batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

28 నవంబర్ 2026
శనివారం

తాజా వార్తల సద్దిమూట

యూనివర్సిటీ భూముల కేసును డిస్మిస్ చేసిన

సుప్రీంకోర్టు ధర్మాసనం

- ఆలస్యంగా పిటిషన్ దాఖలు చేయడమే కారణం
- యంత్రాంగం నిర్లక్ష్యంతో 50 ఎకరాల వర్సిటీ భూములకు ఎసరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే తెలంగాణ పేరుతో ఏర్పడిన విశ్వవిద్యాలయంకు చెందిన 50 ఎకరాల భూములపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ యూనివర్సిటీకి సంబంధించిన సుమారు 150 కోట్ల విలువైన 50 ఎకరాల భూముల విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ ను డిస్మిస్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.

– నిజామాబాద్, బతుకమ్మ

2



నాడు ఉమ్మడి జిల్లాలో

నక్సల్ కదిలికలు..

నేడు ప్రశాంత వాతావరణం

నాడు నక్సల్ ప్రభావంపై పాత జ్ఞాపకాలను గుర్తు చేసిన డిఐజి

5 లో



ఒకప్పుడు నిజామాబాద్ జిల్లాలో నక్సల్స్ కదలికలు, మందుపాతర పేలుళ్ళు, పోలీసుల నిరంతర కవాతు, ప్రజ ల్లో ఆందోళనలతో ఎన్నో ఉద్రిక్తత పరిస్థితులను ఎదుర్కొం దని రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ అన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎస్పీగా ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన జ్ఞాప కాలను 27 ఏళ్ళ తర్వాత గుర్తు చేసుకున్నారు. నిజామా బాద్ జిల్లా ఎస్పీగా 1996 నుంచి 1999 వరకు పని చేసిన సమయంలో ఉన్న పరిస్థితులను మీడియాతో జరిగిన సమావేశంలో గుర్తు చేశారు. ఆనాడు నిజామా బాద్ జిల్లాలో ఐదు పీపుల్స్ వార్ దళాలు ఉండేవని, నిజా మాబాద్ పట్టణంతో పాటు కామారెడ్డి పట్టణంలోనూ నక్సల్స్ కదలికలు ఉండేవని గుర్తు చేశారు. ఆనాడు ప్రజాప్రతినిధులు పర్యటించాలంటే సవాళ్ళతో కూడుకునే పరిస్థితి ఉండేదని ఆనాటి పరిస్థితులను నెమరువేసుకున్నారు

– కామారెడ్డి, బతుకమ్మ



శ్రీవారి బ్రహ్మోత్సవాల

హుండీ లెక్కింపు

రెగ్యులర్, అన్నదాన హుండీల ద్వారా
రూ. 27,16,308 విరాళాలు

విదేశీ కరెన్సీలు
హుండీలో వేసిన భక్తులు

2 లో



జనాభాతో సంబంధం లేకుండానే

డీలిమిటేషన్..

1. అన్ని రాష్ట్రాల్లో 50శాతం లోక్‌సభ స్థానాల పెంపునకు యోచన
1. జనాభా లెక్కల వివాదాలకు తావు లేకుండా పరిష్కారం చూపే యత్నం
1. రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగే అవకాశం
1. మహిళా రిజర్వేషన్లను వేగంగా అమలు చేసేందుకే మార్గం
1. కేంద్ర కేబినెట్ భేటీ తర్వాత అధికారిక ప్రకటనకు అవకాశం

2



ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి..

- విదేశాలలో ఉద్యోగ అవకాశాల కోసం టామ్ కామ్ ద్వారా ఉచిత శిక్షణ
- అవగాహన సదస్సులో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

2 లో



రాష్ట్ర డీజీపీకి ఘన స్వాగతం పలికిన కలెక్టర్,సీపీ

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీ.వి.ఆనంద్ శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ పర్యటనకుహాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

2 లో



ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : విదేశాలలో ఆకర్షణీయమైన వేతనాలతో కూడిన ఉద్యోగాలు పొందేందుకు వీలుగా అర్హులైన యువతీ, యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టామ్ కామ్ ద్వారా ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. టామ్ కామ్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, శిక్షణ తరగతులపై పాలిటెక్నిక్, ఐ.టీ.ఐ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియం హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలుగా టామ్ కామ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి తెలియజేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇప్పటికే అనేక మంది జర్మనీ, ఆస్ట్రేలియా, జపాన్, ఐర్లాండ్, ఇజ్రాయెల్, యూ.కే, యూఏఇ, సౌదీ అరేబియా, ఫిజీ వంటి అనేక దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. విదేశాలలో ఆకర్షణీయమైన వేతనాలతో కొలువులు పొందిన అభ్యర్థులు వీడియో క్లిప్ ల ద్వారా తమ అనుభవాలను పంచుకోగా, ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. టామ్ కామ్ ద్వారా శిక్షణ అందించి తమకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఉద్యోగ భద్రతతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామని వారు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. జర్మనీ తదితర దేశాల్లో నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపి వంటి అనేక రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉండడంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశాలతో ఉద్యోగాల కల్పన కోసం



ఒప్పదం చేసుకుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులకు ఉచితంగా జర్మనీ తదితర భాషలలో శిక్షణ అందించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. శిక్షణ అందించిన మీదట, ఉత్తీర్ణులు అయిన వారికి వీసాను సమకూర్చి విదేశాలలో ఆకర్షణీయమైన వేతనంపై ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థిని విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తాము పని చేసే ఉద్యోగాలలో రాణించాలంటే భాషపై పట్టు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అప్పుడే విధుల్లో రాణించగలుతారని అన్నారు. కెరీర్ లో చక్కటి ఎదుగుదలకు భాషా ప్రావీణ్యం ఎంతో దోహదపడుతుందని, మానసిక వృద్ధికి కూడా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే తపనతో తాను కూడా ఎంతో



ఇష్టంతో తెలుగు నేర్చుకున్నానని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇతోధిక తోడ్పాటును అందిస్తోందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టామ్ కామ్ ద్వారా అందించే శిక్షణ తరగతులు,వివిధ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వీలుగా పాలిటెక్నిక్ కాలేజీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,అదనపు కలెక్టర్ భుజంగరావు,నుడా చైర్మన్ కేశ వేణు,తెలంగాణ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు సీహెచ్.రజనీకాంత్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ అధికారిణి విజేత,జర్మనీ భాషా బోధకుడు ధీరజ్,పాలిటెక్నిక్,ఐ.టి.ఐ కళాశాలల అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

జనాభాతో సంబంధం లేకుండానే డీలిమిటేషన్..

న్యూఢిల్లీ, బతుకమ్మ: దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమి టేషన్) ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసే దిశగా సాగుతోంది. జనాభా లెక్కల (సెన్సస్)తో సంబంధం లేకుండానే ఈ ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఏకరీతిగా 50 శాతం మేర పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సరికొత్త ప్రతిపాదనపై కేంద్ర మంత్రివర్గ భేటీలో చర్చించి అధికారికంగా ఆమోదం తెలిపే అవకాశముంది. సాధారణంగా డీలిమిటేషన్ చేపట్టాలంటే తాజా జనాభా లెక్కలే ప్రామా ణికం. కానీ కొత్త సెన్సస్ పూర్తయ్యే వరకు వేచిచూడకూడదని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జనాభా లెక్కలతో ఉన్న ముడిని పూర్తిగా తొలగిం చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లు ఉన్నాయో వాటిపై నేరుగా 50 శాతం అదనపు స్థానాలను కేటాయిస్తారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రాల మధ్య ఎలాంటి రాజకీయ వివాదాలు రావు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరు గుతుందనే వాదన ఉంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు ప్రాతిని ధ్యం కోల్పోతాయని ఆందోళనలు ఉన్నాయి. ఇప్పుడు సెన్సస్‌తో సంబం ధం లేకుండా అందరికీ సమానంగా 50 శాతం పెంచితే ఆ భయాలు తొలగిపోతాయి. ప్రస్తుతం ఉన్న నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుంది. అన్ని రాష్ట్రాల ప్రాధాన్యత సమంగా ఉంటుంది. కేవలం మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని త్వరితగతిన అమలు చేయడానికే కేంద్రం ఈ వ్యూ హాన్ని రచిస్తున్నట్లు తెలుస్తోంది. డీలిమిటేషన్ పూర్తయితేనే మహిళలకు చట్టసభల్లో 33 శాతం కోటా దక్కుతుంది. గత ఏప్రిల్ నెలలో అవసరమైన సంఖ్యాబలం లేక ఈ బిల్లు ఆగిపోయింది. సెన్సస్ ముడిని తొలగిస్తే పున ర్విభజన పనులు వేగంగా పూర్తవుతాయి. దీంతో మహిళా రిజర్వేషన్లు త్వరగా అమల్లోకి వస్తాయి.నవంబరు 30 నుంచి డిసెంబరు 3 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ నవంబరు 30 నుంచి, రాజ్యసభ డిసెంబరు 2 నుంచి సమావేశం కానున్నాయి. ఈ సమావేశా ల్లోనే సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కసరత్తు జరుగు తోంది. ఇటీవల విపక్షాల నుంచి 26 మంది ఎంపీలు ప్రభుత్వ శిబిరానికి మద్దతుగా నిలిచారు. తాజా బలంపై ఆధారపడి బిల్లును నెగ్గించుకో వాలని కేంద్రం చూస్తోంది.

యూనివర్సిటీ భూముల కేసును డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

ఎందుకంటే తెలంగాణ విశ్వవిద్యాలయం అధికారులతో పాటు జిల్లా అధికార యంత్రాంగం హైకోర్టులో సంబంధిత భూమి విషయంలో వెలువడిన తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు ఆలస్యం కావడమే డిస్మస్ కు కారణమని తెలిసింది. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వర్సెస్ శీతల్ టౌన్ షిప్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కేసును డిస్మిస్ చేస్తూ సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ద్విసభ్య న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్రశర్మలు తీర్పు ఇచ్చారు. 2025 సెప్టెంబర్ 11న సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ను జిల్లా అధికార యంత్రాంగం ఆశ్రయించింది. ఈ కేసులో దాదాపు మూడు నెలలు ఆలస్యంగా స్పందించడంపై డివిజన్ బెంచ్ కేసును డిస్మిస్ చేయడం గమనార్హం.
తెలంగాణ యూనివర్సిటీకి ఉమ్మడి రాష్ట్రంలో డిచ్ పల్లి మండలం నడిపల్లి శివారులో 570 ఎకరాలను కేటాయించిన విషయం తెల్సిందే. ఉమ్మడి రాష్ట్రంలోనే పురుడు పోసుకున్న యూనివర్సిటీ ఆనాడు కాకతీయ విశ్వవిద్యాలయం తర్వాత అతిపెద్ద విద్యాలయంగా పేరుగాంచింది. అయితే ఆనాడు యూనివర్సిటీకి కేటాయించిన భూముల వివరాలు ఇటు జిల్లా యంత్రాంగం వద్ద కానీ అటు యూనివర్సిటీ అధికారుల వద్ద లేకపోవడమే పెద్ద దెబ్బగా చెప్పాలి. అయితే సంబంధిత భూమి తమదేనని వాదిస్తున్న వారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పుడే యూనివర్సిటీ గానీ,


THE DISTRICT COLLECTOR, NIZAMABAD
VS.
SHEETAL TOWNSHIP PVT. LTD. HYDERABAD

Case Details :

DISPOSED

Diary No.
52231/2025 Filed On 11-09-2025 06:17 PM [SECTION: XII-A]

Case No.
SLP(C) No.(Verified On 11-02-2026)

Present/Last Listed On
16-02-2026 [HON'BLE MR. JUSTICE DIPANKAR DATTA And HON'BLE MR. JUSTICE SATISH CHANDRA SHARMA]

Status/Stage
DISPOSED (Motion Hearing [FRESH (FOR ADMISSION) - CIVIL CASES]) Dismissed On Ground Of Delay-Ord Dt:16-02-2026 (Disposal Date: 16-02-2026, Month: 2, Year: 2026)
JUDGES: HON'BLE MR. JUSTICE DIPANKAR DATTA, HON'BLE MR. JUSTICE SATISH CHANDRA SHARMA

Disp.Type
Dismissed On Ground Of Delay

Category

జిల్లా అధికార యంత్రాంగం గానీ స్పందించలేదన్న వాదనలు ఉన్నాయి. యూనివర్సిటీకి కేటాయించిన భూముల వివరాలు జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ఉన్నత విద్యమండలి వద్ద లేకపోవడమే ప్రధాన లోటు అని సమాచారం. అంతేగాకుండా కొందరు న్యాయస్థానం ఆశ్రయించడంలో భూమిని కాపాడడంలో తాత్సారం చేయడం వెనుక మతలబు ఉందనే వాదనలు లేకపోలేదు.
విశ్వవిద్యాలయ భూముల విషయంలో ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేయాలి . . . రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షులు యెండల ప్రదీప్
తెలంగాణ విశ్వవిద్యాలయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు కాలం నుంచి పని చేస్తున్న రిజిస్ట్రార్ల హయంలో జరిగిన అన్ని అభివృద్ధి


Details

DISPOSED (Motion Hearing [FRESH (FOR ADMISSION) - CIVIL CASES]) Dismissed On Ground Of Delay-Ord Dt:16-02-2026 (Disposal Date: 16-02-2026, Month: 2, Year: 2026)
JUDGES: HON'BLE MR. JUSTICE DIPANKAR DATTA, HON'BLE MR. JUSTICE SATISH CHANDRA SHARMA

Disp.Type
Dismissed On Ground Of Delay

Category
0904-Civil Law : Transfer Of Property Act, 1882 And Specific Relief Act, 1963 ◆ Matters Arising Out Of Suit For Specific Performance, Declaration, Injunction, Possession Or Cancellation Of Deeds/Documents

Petitioner(s)
1 THE DISTRICT COLLECTOR, NIZAMABAD
2 THE REVENUE DIVISIONAL OFFICER, NIZAMABAD
3 THE TAHSILDAR DICHPALLY
4 TELANGANA UNIVERSITY
5 THE ASST. DIRECTOR, SURVEY AND LAND RECORDS, NIZAMABAD

Respondent(s)
1 SHEETAL TOWNSHIP PVT. LTD. HYDERABAD
2 KATIPALLY ROJA RANI

Pet. Advocate(s)
DEVINA SEHGAL- 2691

Resp. Advocate(s)
SAHIL RAVEEN- 4102 [Caveat] [Caveat]

ల పైన ప్రభుత్వం జోక్యం చేసుకొని విజిలెన్స్ కమిటీ చేయాలని రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షులు యెండల ప్రదీప్ డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీలో నిద్రపోతున్న రిజిస్ట్రర్ 2024 ఏప్రిల్ లో వచ్చిన హైకోర్టుతో తీర్పును పట్టించుకోకుండా మాకు ఏం సంబంధం లేదన్నట్లు 437 రోజులు నిద్రపోయారా అని ప్రశ్నించారు. తెలంగాణ యూనివర్సిటీ 50 ఎకరాలు దాదాపు 150 కోట్ల రూపాయల నష్టాన్ని కలిగించిన వ్యవహారంలో ఈ 50 ఎకరాల్లో ఏం లోపాయి కార ఒప్పందం ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టును ఆశ్రయించిన తర్వాత మళ్ల 106 రోజులు ఆలస్యం కావడానికి నీ ఒప్పందం ఏందో బహిరంగం చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర డీజీపీకి ఘన స్వాగతం పలికిన కలెక్టర్,సీపీ

జిల్లా కేంద్రానికి చేరుకున్న డీజీపీని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఇతర అధికారులు మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు. అంతకు ముందు డీజీపీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. డీజీపీ వెంట తెలంగాణ రాష్ట్ర ఐజీపీ (స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్,పిఎల్) డాక్టర్ గజరావు భూపాల్, మల్టీ జోన్ ఐ.జీ.పీ కార్తికేయ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే తదితరులు ఉన్నారు.



ఎసిబి వలలో మున్సిపల్ అధికారులు

కాంట్రాక్టర్ నుంచి 15వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

సదాశివ పేట, బతుకమ్మ: గణేష్ నిమజ్జనం సంద ర్భంగా ఉర చెరువులోని పూడికనుతొలగించిన కాంట్రా క్టర్ కు మంజూరు ఐనా బిల్లు ఇవ్వడానికి లంచం తీసుకున్న ఇద్దరుమున్సిపల్ అధికారులు ఏసీబీకి చిక్కారు. ఈసంఘటన సంగారెడ్డి జిల్లా సదాశివపే టమున్సిపాలిటీ లో జరిగింది. 2025 గణేష్ చతుర్థి ఉత్సవాల సందర్భంగా జరగిని నిమజ్జనంతాలూకు అవశేషాలను తొలిగించిన కాంట్రాక్టర్ సదాశివపేట మున్సిపాలిటీ నుంచి బిల్లుమంజూరు అయింది. వాటిని విడుదల చేయడానికి సదాశివపేట మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. రంజిత్ కుమార్ రూ.15,000 లంచం డిమాండ్ చేశారు. మంజూరు అయినబిల్లుకు లంచం అడగడంతో కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించాడు. సదాశివపేట మున్సిపాలిటీఔట్ సోర్స్ కింద వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న శివారెడ్డి ద్వార లంచంతీసుకుంటుండగా శు క్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఇద్దరిని అరెస్ట్ చేసి హైదరాబాద్ ఏసీబీ



కోర్టులో హాజరు పరుచగా వారికి న్యాయస్థానంరిమాండ్ విధించింది.

శ్రీవారి బ్రహ్మోత్సవాల

హుండీ లెక్కింపు

భీమ్ గల్, బతుకమ్మ :శ్రీమన్నింబచల లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో, కల్యాణ మంటపంలో, అన్నదానం వద్ద ఏర్పాటు చేసిన విరాళాల హుండీలను శుక్రవారం స్థానిక స్వామి వారి గ్రామాలయంలో నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్త, ఆలయ అర్చకులు, సేవ భక్తుల సమక్షంలో హుండీల నీలును విప్పి నోట్లకు నోట్లు, నాణ్యాలకు నాణ్యాలను విడివిడిగా లెక్కించారు. ఇందులో ఆలయ హుండీ ద్వారా నోట్ల రూపంలో రూ. 16,73,960 సమకూరగా, నాణ్యాల రూపంలో రూ. 1,17,588 కలిపి మొత్తం రూ. 17,91,548 సమకూరాయి. అన్నదాన హుండీ ద్వారా నోట్ల రూపంలో రూ. 9,17,120 లు సమకూరగా, నాణ్యాల రూపంలో రూ. 7640 లు సమకూరాయి.ఈ హుండీ ద్వారా మొత్తం రూ.9,24,760 సమకూరాయి. ఆలయ హుండీ, అన్నదాన హుండీల ద్వారా మొత్తం రూ. 27,16,308 విరాళాలు సమకూరాయి. ఈ సారి హుండీలో వెండి, బంగారం ఏమి రాకపోగా, కొందరు భక్తులు స్వామి వారికి తమ విరాళంగా విదేశీ కరెన్సీ నోట్లను సమర్పించడం విశేషం.

ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు ప్రారంభించిన పోచారం





విద్యార్థుల భవిష్యత్తుకు పుస్తక పఠనం పునాది.

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి.

బాన్సువాడ బతుకమ్మ : విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత బాన్సువాడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిజెసి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సియూపిఎస్) పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లోని పుస్తకాలను పరిశీలించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న పఠన సదుపాయాల గురించి వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థుల జీవితాల్లో పుస్తకాల పాత్ర కీలకం.

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో పుస్తకాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, విజ్ఞానం, ఆలోచనా శక్తి పెంపొందడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు చదివే ప్రదేశం మాత్రమే కాదని, ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుకు పునాది వేసుకునే విజ్ఞాన కేంద్రం అని అభివర్ణించారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర విజ్ఞానదాయక పుస్తకాలను కూడా చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.గ్రం థాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎస్ఏ అధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం





కామారెడ్డి,బతుకమ్మ: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జీవియం విఠల్కాయ కత్వంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి జీవి యం విఠల్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం విద్యార్థులు, యువత ఐక్యంగా పనిచేయాలని, రాజ్యాంగ హక్కుల పై అవగాహన కల్పించేందుకు, నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను,భారత రాజ్యాంగం కల్పించినప్రజాస్వామ్య, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలు ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన అవసరం ఉందని వక్తలుపేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది క్యాతం సిద్ధి రాములు మాట్లాడుతూ భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడం తో పాటు, బాధ్యతల ను కూడా నిర్దేశించింద ని అన్నారు. రాజ్యాంగ హక్కులపై విద్యార్థులుఅవగాహన పెంచు కోవాలని సూచించారు. వారెన్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ విలువలను అర్థం చేసుకొని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని అన్నారు. సింగర్సంధ్య మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం స్ఫూర్తిని ప్రజలోకితీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వంశీ తో పాటు విద్యార్థులు, యువత, ఎఐఎస్ఏ నాయకులు రాజు, ప్రశాంత్, వంశీ, చింటూ తదితరులు పాల్గొన్నారు

బస్టాండ్ ఆవరణలో
పోలీస్ కళాబృందంచే అవగాహన

కామారెడ్డి, బతుకమ్మ:బస్టాండ్ ఆవరణలో దొంగతనాలు పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి,గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలుసేవించ వద్దు. మైనర్ లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దు.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. హెల్మెట్ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని పోలీస్ కళాబృందం అవగాహన కల్పించింది. కామారెడ్డిజిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి బస్టాండ్లో శుక్రవారం పోలీస్కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలటోల్ ఫ్రీ నం 1930,మాదక ద్రవ్యాల నిర్ములన టోల్ ఫ్రీ నం.1908, ఓటిపీలు ఎవరికీ చెప్పవద్దని, అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని సూచించారు. మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం:8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ



కోసంహెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తులపట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్



కానిస్టేబుల్.రామంచ తిరుపతి, కానిస్టేబుళ్ళు శేషరావుకానిస్టేబుల్ ప్రభాకర్ మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది ఈకార్యక్రమంలోకామారెడ్డి జిల్లా షి టీమ్ పిసి సౌజన్య , కానిస్టేబుల్ భూమయ్య షి టీమ్ యొక్క విధి విధానాలు వివరించారు .

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు
తపస్ నిరంత కృషి
తపస్రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్



ఇందూర్ , బతుకమ్మ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు తపస్ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్రఅధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్ ఇందూరు జిల్లా పర్యటనలో భాగంగావివిధ పాఠశాల లను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా నగరంలోని జడ్.పి.హెచ్.ఎస్ బోర్గాం ,జి హెచ్ ఎస్ కోటగల్లి పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు అడిగిన సందేహాలను తపస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ నివృత్తిచేస్తూ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుకిషన్ రెడ్డి ,మధుసూదనాచారి , రాష్ట్ర బాధ్యులు భట్టు బద్రినాథ్ ,జిల్లా బాధ్యులు,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలో దూకేందుకు వ్యక్తి ప్రయత్నం
ఆత్మ హత్యయత్నంను అడ్డుకున్న పోలీస్, జెన్ కో సిబ్బంది



మెండోరా, బతుకమ్మ :శ్రీరామ్ సాగర్ప్రాజెక్ట్ లోకి ఓ వ్యక్తి దూకి,చేయాలనుకున్న ఆత్మహత్యాయత్నం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులు, స్థానికసిబ్బంది అడ్డుకుని కాపాడారు. మెండోరా మండలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదిలాబాద్జిల్లా నేరేడు గోండ మండలం వాంకిడి గ్రామానికి చెందిన అనూరుప్ శుక్రవారం ప్రాజెక్ట్లో దూకేందుకు యత్నించారు. ప్రైవేట్ జాబ్ చేసే అనురూప్ కుటుంబంలో గొడవలు కారణంగాజీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడ ప్రాజెక్టు పద్దవిధుల్లో ఉన్న పోలీసులు,జెన్ కో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తినికాపాడారు. అనురూప్ ని కాపాడటంలో సహకరించిన జెన్ కో హోంగార్డు షూకూర్, నాగమణి, అక్బర్, పిట్రి, దశరథ్, నిర్మల లను మెండోరా ఎస్సైసుహాసిని అభినందించారు.

పిఆర్సిని వెంటనే ప్రకటించాలి
ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేందర్

ఇందూర్,బతుకమ్మ: ఇప్పటికే పిఆర్సి 40 నెలలు ఆలస్యం అయ్యింది. ఇంకాఆలస్యం చేయడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. తక్షణమే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పిఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని ఎస్ టి యు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేందర్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ లోని స్థానికఎస్ టీ యు భవన్ లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలనిడిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమేపరిష్కరించాలని సీపీఎస్ ను రద్దు చేసి ఓ పీ ఎస్ ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రపూర్వ అధ్యక్షులు పర్వత రెడ్డి మాట్లాడుతూపెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని దాని కోసం ప్రతి నెల 1500 కోట్లు విడుదలచేయాలని డిమాండ్ చేశారు .ఈ హెచ్ ఎస్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాఅధ్యక్షులు చీమల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈవేసవి కాలంలో పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని, పర్యవేక్షణ అధికారుల పోస్టులు వెంటనేపదోన్నతుల తో నింపాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఎస్ ధర్మేందర్ మాట్లాడుతూఇంటర్ విద్య విలీనంపై విధివిధానాలను విడుదల చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ , జిల్లాకార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు



కలెక్టర్‌ను వేధించిన కేసులు ఎమ్మెల్యే అరెస్ట్ . . . జైలుకు తరలింపు



వెబ్‌డెస్క్, బతుకమ్ : ఓ ఎమ్మెల్యే సాక్షాత్ మహిళా కలెక్టర్‌ను డబుల్ మీనింగ్ డైలాగులతో మెసేజ్‌లు పెట్టడం ఆమెతో చాట్ చేయాలని ప్రయత్నాలు చేయడం ఆమెను వేధించడం ఆరోపణలపై కల్లకుర్చి ఎమ్మెల్యే అరుల్ విగ్నేష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కలెక్టర్ పద్మజ.ఈ కీచక ఎమ్మెల్యే వేధింపులు భరించలేక రకరకాలగా మెసేజ్ లు పెట్టేవాడు. రాత్రులు తాగి ఫోన్ చేయడం, ఇలా అనేక రకాలుగా ఆమెను వేధించే ప్రయత్నాలు చేస్తుండడంతో చీఫ్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసింది. అయినా ఎలాంటి సమాధానం లేకపోవడంతో, నేరుగా హైకోర్టుకు తెలియజేసింది. దీంతో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఐజి స్థాయి అధికారులతో ఈ ఆరోపణలపై విచారణ జరిపించింది. 27వ తేదీన నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో విధి లేని పరిస్థితిలో తమిళనాడు పోలీస్ ఎమ్మెల్యేని అరెస్ట్ చేసింది.

సాధన సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సాధన సంస్థ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి సౌందర్య మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై కలిగే ప్రభావాలను వివరించారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, తల్లి శిశు మరణాల ప్రమాదం,విద్యకు ఆటంకం, ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పద్మాకుమారి,ఐసిపిఎస్ సిబ్బంది జమ్రుత్, గణేష్, సిడిపిఓ విజయలక్ష్మి,జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది సుహాన,లిల్లీ,ప్రతిభ,సాధన సంస్థ సిబ్బంది వినీష్, గంగాధర్, లావణ్య, రజనీకాంత్, పావని, మధుసూదన్ పాల్గొన్నారు.

వీరనారి రాణి రుద్రమదేవి వర్ధంతి వేడుకలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : కాకతీయ సామ్రాజ్య వీరనారి రాణి రుద్రమదేవి 737వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాణి రుద్రమదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ధైర్యసాహసాలను, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ షేక్ నిసార్, పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ దాస్, వార్డు సభ్యులు ఆమంద్ వెంకటేష్, వడ్ల నరేష్, గుండూరు ప్రశాంత్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని జేయన్నీ కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిసార్, పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ దాస్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, వార్డు మెంబర్లు బొజగొండ అనీల్, ఆమంద్ వెంకటేష్, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

చదివిన విద్యార్థులకు న్యాయం జరగాలి.

గతంలో పేపర్ లీకేజీ ఆరోపణలపై విచారణ చేపట్టాలి.

టీఆర్పీ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ ఖాసీం డిమాండ్.

బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలో ఈ నెల 28న జరగనున్న 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని టీఆర్పీ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఖాసీం డిమాండ్ చేశారు. బాన్సువాడలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ ఖాసీం మాట్లాడుతూ గతంలో బాన్సువాడ, బిచ్కుందలోని నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాల్లో పేపర్ లీకేజీ ఆరోపణలు వచ్చాయని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కష్టపడి చదివిన విద్యార్థులకు న్యాయం జరిగేలా పరీక్ష నిర్వహించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్నపత్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పరీక్షకు గంట ముందు ప్రశ్నపత్రం లీక్ చేసే ప్రయత్నం చేసినా, ఎవరైనా అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో ఏవైనా అవకతవకలు జరిగితే జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు,



ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదని, పరీక్ష పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని షేక్ ఖాసీం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ వింగ్ నాయకులు నవీన్, రాజు, అశోక్, గాండ్ల జ్ఞానేశ్వర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షతకువ్యతిరేకంగా పోరాడుదాం ...





మహానీయుల ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం

ఎంఎస్ఎఫ్ జిల్లా సమావేశంలో వక్తలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: దేశంలో కులవివక్షత నూతన రూపాలను సంతరించుకుని దళితులను పీడితులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని దానికి వ్యతిరేకంగా పోరాదుదామని ఎంఆర్ పిఎస్ , ఎంఎస్ ఎఫ్ నిజామాబాద్జిల్లా ఇంచార్జిలు బోడ సునీల్ మాదిగ, దుప్పెలి అనిల్ మాదిగ,భైరపోగు శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మాదిగస్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సదస్సు మాజీ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగఅధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ లు మాట్లాడుతూ " కుల వివక్షత వల్ల దళితులు అన్నిరంగాల్లో అణచివేయబడుతున్నారు.కుల వివక్షత నిర్మూలన కోసం ఎన్నో చట్టాలు రూపొందించినపాలక వర్గాలు వాటిని నిర్దిష్టంగా అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు.చట్టాలుపకడ్బందీగా అమలు చేస్తే కుల వివక్షత తగ్గుముఖం పట్టేది కానీ నేడు కుల వివక్షతమరింత పెరగడానికి కారణం పాలకుల లోపమే అని అన్నారు.డా.అంబేద్కర్ రాజ్యాంగంలోఅస్పృశ్యతను , అంటరానితనాన్ని , వివక్షతను పూర్తిగా నిషేధించారు అయినా నేటి అది ఉనికిలో ఉండటం అత్యంత విచారకరం అనిఅన్నారు.అందువల్ల నేటి ఆధునిక విద్యార్థి లోకం ప్రథమ కర్తవ్యం కుల వివక్షతనిర్మూలన కావాలని అన్నారు. కుల వ్యవస్థ విసిరే సవాళ్లను ఎదుర్కొనేవివ క్షతల ను.అధిగమించి జీవిత లక్ష్యాలను సాధించే విధంగా సంకల్ప బలాన్ని మాదిగవిద్యార్థులు పెంచుకోవాలని అన్నారు. గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే దంపతులు,అంబేద్కర్, జగ్జీవన్ రామ్, కాన్షీరామ్ వంటి మహానీయులజీవితాలు అధ్యయనం చేయాలని విద్యార్థులను కోరారు.కుల మత వర్గ లింగ వివక్షత లేనిసామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మంద కృష్ణమాదిగ గారు నడిపే భవిష్యత్ పోరాటాల్లో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఎం ఎస్ ఎఫ్ నిజామాబాద్ నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక ....మాదిగ స్టూడెంట్ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కనక శ్రీ దీప్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు గాచెలిక ప్రకాష్ మాదిగ,పసుల ప్రేమ్ కుమార్ మాదిగలను ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధులుగాజిలపల్లి రాజేష్ మాదిగ , చైతన్య మాదిగలను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులు గావేడవారు నితీష్ మాదిగ, గోనెవరు సాయి నాథ్ మాదిగ , పెద్దవాళ గౌతమ్ మాదిగలను ,కార్యదర్శి గొండల్ల అజయ్ మాదిగ ను, ప్రచార కార్యదర్శులుగా పిల్లిట్ల సాయి అశ్వత్ మాదిగ ,తెడ్డు రోహిత్మాదిగ మిగితా కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఇంచార్జి మసాయి పేట్ యాదగిరి మాదిగ, మాజీ జిల్లాఅధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ , జిల్లా మాజీఅధ్యక్షుడు సరికేల పోశెట్టి మాదిగ, సీనియర్ నాయకులు గంధమల్ల నాగభూషణ్ మాదిగ, భూమయ్య మాదిగ, శ్యామ్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, మహేష్ మాదిగ, యమున మాదిగ,పొచ్చిరాం మాదిగ తదితరులు పాల్గొన్నారు

బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి

గాంధారీ,బతుకమ్మ: కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ఎస్ ఏ) ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ ,బాలబాలికలకు సురక్షితమైన భవిష్యత్తును కల్పించాలనేలక్ష్యంతో బాల్య వివాహ నిషేధ చట్టం (ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006) బాల్యవివాహాలను ఆపుదాం,మెరుగైన రేపటిని నిర్మిద్దాం అనే అంశంపై గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి లో అవగాహనకార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ఎస్ ఏ) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.నాగరాణి విద్యార్థులను ఉద్దేశించి బాల్య వివాహ నిషేధ చట్టం 2006,బాలల హక్కులు ,బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శినాగారాణి మాట్లాడుతూ, బాల్యవివాహాలుబాల బాలికల విద్య, ఆరోగ్యం,వ్యక్తిగత స్వేచ్ఛ మరియు భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం చూపుతాయని



తెలిపారు.బాల్యవివాహాన్ని అరికట్టేందుకు బాల్య వివాహ నిషేధ చట్టం2006 అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు తమబాల్యాన్ని ఆనందంగా గడుపుతూ విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలనిపిలుపునిచ్చారు.బాల్య వివాహాల వల్ల బాలికలు చిన్న వయస్సులోనే అనేక ఆరోగ్య,సామాజిక ,మానసిక సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. ఎక్కడైనాబాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.అలాగే,బాల్యవివాహాల నిర్మూలన లో విద్యార్థుల కూడా కీలక పాత్ర పోషించాలని,తమ కుటుంబాలు , గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపైకలను అవగాహనకల్పించాలని కోరారు. ప్రతి బాలబాలికలకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు స్వేచ్ఛగాతమ భవిష్యత్తును నిర్మించుకునే హక్కు ఉందని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికారసంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సేవల గురించి వివరిస్తూ,అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 15100కుకాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఎంఇఓ శ్రీహరి , ఎఎస్ఐప్రకాష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు, చైల్డ్ హెల్ప్‌లైన్ యూనిట్ నుంచి శ్రావంతి, సఖి టీమ్ నుంచి రజిత,తులసి,మంజుల, పారా లీగల్వాలంటీర్ (పి ఎల్ వి) విజయ్ కుమార్,సాధన స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు ఉమ్మడి జిల్లాలో నక్సల్ కదిలికలు..





నేడు ప్రశాంత వాతావరణం

నాడు నక్సల్ ప్రభావంపై పాత జ్ఞాపకాలను గుర్తు చేసిన డిఐజి

కామారెడ్డి, బతుకమ్మ : ఒకప్పుడు నిజామాబాద్ జిల్లాలో నక్సల్స్ కదలికలు, మందుపాతర పేలుళ్ళు, పోలీసుల నిరంతర కవాతు, ప్రజల్లో ఆందోళనలతో ఎన్నో ఉద్రిక్తత పరిస్థితులను ఎదుర్కొందని రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ అన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎస్పీగా ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన జ్ఞాపకాలను 27 ఏళ్ళ తర్వాత గుర్తు చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా ఎస్పీగా 1996 నుంచి 1999 వరకు పని చేసిన సమయంలో ఉన్న పరిస్థితులను మీడియాతో జరిగిన సమావేశంలో గుర్తు చేశారు. ఆనాడు నిజామాబాద్ జిల్లాలో ఐదు పీపుల్స్ వార్ దళాలు ఉండేవని, నిజామాబాద్ పట్టణంతో పాటు కామారెడ్డి పట్టణంలోనూ నక్సల్స్ కదలికలు ఉండేవని గుర్తు చేశారు. ఆనాడు ప్రజాప్రతినిధులు పర్యటించాలంటే సవాళ్ళతో కూడుకునే పరిస్థితి ఉండేదని ఆనాటి పరిస్థితులను నెమరువేసుకున్నారు. రాష్ట్రంలో తొలిసారి నక్సలైట్లు క్లైమోర్ మైన్స్ ను నిజామాబాద్ జిల్లాలో వాడిన విషయాన్ని గుర్తు చేశారు. అజ్ఞాతంలో ఉన్న నక్సలైట్లు జనజీవనంలోని రావాలని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పునరావాసం కల్పించడంతో పాటు సమాజంలో జీవించే వసతులు కల్పిస్తున్నామన్నారు. ఒకప్పుడు అన్నల కంచుకోటలో నేడు ప్రశాంత వాతావరణం పరిస్థితులను చూసి ఆనందంగా ఉందని డీజీపీ అన్నారు.

. . . పోలీస్ స్టేషన్ల పనితీరుపై డీజీపీ దిశానిర్దేశం

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరును నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ర్యాంకింగ్స్ కేటాయించాలని, వెనుకబడిన స్టేషన్ల పనితీరు మెరుగుపడేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీజీపీ దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, బ్యాక్‌వర్డ్, ఫార్వర్డ్ పద్ధతుల ద్వారా నేరాల మూలాలను గుర్తించాలని తెలిపారు. గణేష్ నవరాత్రులు, దసరా, బతుకమ్మ, దీపావళి,మొహర్రం వంటి పండుగల సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. నిరంతరం విధుల ఒత్తిడిలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా,ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డీజీపీ సూచించారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.



. . . మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ ఫస్ట్

మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని పేర్కొంటూ 2029 డిసెంబర్ 31 నాటికి దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీజీపీ ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరోతో సమన్వయం చేసుకుంటూ మాదకద్రవ్యాల సరఫరా,విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్ మోసాల ద్వారా దోచుకుంటున్నారని,వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల్లో ప్రత్యేక సైబర్ యూనిట్ల ద్వారా బాధితులకు వేగంగా న్యాయం అందిస్తున్నామని,సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో మల్టీజోన్ జోన్ -1ఐజీ కార్తికేయ, జోన్ -3ఐజి సుంప్రీత్ సింగ్, సిఐడి డిఐజి నారాయణ్ నాయక్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులు ఉన్నారు.

. . . రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌కు కామారెడ్డిలో ఘన స్వాగతం

ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పోలీసు బాస్ సివి.ఆనంద్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 5వ పోలీసు క్రీడల ముగింపు కార్యక్రమానికి డీజీపీ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శుక్రవారం రాత్రి కామారెడ్డి జిల్లా కేంద్రంలో డీజీపీకి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో డీజీపీ,మొక్కలు నాటారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో లబ్దిదారులకు రెండో విడత గా1 లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన సందర్భంగా గ్రామానికి చెందిన ఎర్రోళ్ళ అంజవ్వ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ గంగమ్మ గంగారం, ఉప సర్పంచ్ అర్జున అనిల్ పాటిల్ లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నవీన్ కుమార్, వార్డ్ మెంబర్లు కురుమే గంగారాం, కాంతపు సాయిలు, కాంతపు చిన్న గంగారం, బద్రి, నిషా బేగం, రజిత, దురుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి...

జిసర్పంచ్ శిరీష మైపాల్ నాయక్



ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి మండలంలోని జీకే తండాలో వరి సాగు వద్దని ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జీకే తండా సర్పంచ్ శిరీష మహిపాల్ నాయక్ వెల్లడించారు, ఈ మేరకు ఆయన గ్రామంలోని రైతులను అవగాహన పరచడానికి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులను చైతన్యవంతం చేస్తున్నారు, అలాగే గ్రామంలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో కలిసి ఏఈఓ మనోజ్ కుమార్ సమక్షంలో సర్పంచ్ శిరీష మైపాల్ నాయక్ శుక్రవారం పరిశీలించారు, గ్రామాలలో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఆరు తడి పంటల వైపు దృష్టి సారించాలన్నారు,

ఫిబ్రవరి 28 లోపు వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తిచేయాలి

మార్చి 1 నుంచి ఇంటింటికి త్రాగునీరు

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి,బతుకమ్మ: కామారెడ్డి పెద్ద చెరువు, లింగాపూర్ చెరువుల సుందరీకరణ, డ్రైనేజీ నీటి మళ్లింపు పనులు 15 రోజుల్లోప్రారంభిస్తున్నట్టు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి అన్నారు.శుక్రవారం కామారెడ్డి పట్టణంలో అమృత్ పథకం ద్వారా వివిధ వార్డుల్లో 93 కోట్లవ్యయంతో నిర్మిస్తున్న 9 వాటర్ ట్యాంకుల,ఒక వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రక్రియ ,కామారెడ్డి పెద్ద చెరువుసుందరీకరణ, డ్రైనేజీ నీటి మళ్లింపుపనులను అధికారుల తో కలిసి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వేసవికిముందే వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తి అయ్యి నీటి సరఫరా ప్రారంభం కావాలనేలక్ష్యంతో వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు ట్యాంకుల నిర్మాణం పనులు పూర్తిఅయ్యి,మార్చి 1 నుంచి ఇంటింటికి త్రాగు నీరు అందించడమే మొదటి లక్ష్యం అని అన్నారు. అంతేకాకుండా ఒక్క చెరువు కు 3.14 కోట్ల చొప్పున కామారెడ్డి పెద్ద చెరువు, లింగాపూర్



చెరువు ల సుందరీకరణ, డ్రైనేజీ నీటి మళ్లింపు పనులకు నిధులు మంజూరు అయ్యాయని ఈ పనులను కూడా



ప్రజలకుఇబ్బందులు కాకుండా వచ్చే 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా తోట అరుణ్ కుమార్

- న్యూరో సర్జరీ కోసం రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు...

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చొరవతో నిమ్స్‌లో ఉచిత చికిత్స..

రుద్రూర్, బతుకమ్మ : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. సకాలంలో స్పందించి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో 13 ఏళ్ల బాలికకు అత్యవసర న్యూరో సర్జరీ చేయించి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే..రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు ఎర్రోళ్ల సాయిలు, కల్పనల కుమార్తె సాత్విక (13) గత కొన్ని రోజులుగా తీవ్రమైన తల సంబంధిత సమస్యతో బాధపడుతోంది. నిజామాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా, బాలిక తలలో తీవ్రమైన సమస్య ఉన్నట్లు గుర్తించిన వైద్యులు తక్షణమే శస్త్రచికిత్స (సర్జరీ) చేయాలని సూచించారు. ఆపరేషన్‌కు లక్షలాది రూపాయలు ఖర్చవుతుండటంతో ఆ నిరుపేద తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాణంపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్ వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, బాలికను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా, ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసీని తక్షణమే మంజూరు చేయించారు. తమ కూతురు ప్రాణాలు నిలబెట్టడానికి సకాలంలో స్పందించి ఆదుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్‌కు సాత్విక తల్లిదండ్రులు సాయిలు, కల్పన కన్నీటి పర్యంతమవుతూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత..

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన గొడిసెల లావణ్య కు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును గ్రామ సర్పంచ్ సంధ్యరాజశేఖర్, డిసిసి కార్యదర్శి పొడెండ్ల సంజీవ్ యాదవ్ కలిసి శుక్రవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహ సమయంలో తల్లిదండ్రులు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు కల్యాణలక్ష్మి పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్ట రాజ్ కుమార్, జీపీవో బాల్ చందర్, వెంకటి గణేష్, ధర్పల్లి రాకేష్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎంఈఓను సన్మానించిన గ్రామ సర్పంచ్..



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలో మండల విద్యాధి కారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణ రెడ్డిని శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల, వార్డ్ మెంబర్ ఆమంద్ వెంకటేష్, వడ్ల నరేష్, సిఆర్పి అంబర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్



ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను సర్పంచ్ ఆరేటి రఘు ఆధ్వర్యంలో ఎంపీడీవో అనంతరావు సమక్షంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు, వి బి జి రామ్ జి పథకం కింద గ్రామంలోని మహిళా భవనం వద్ద మరుగుదొడ్లు నిర్మించేందుకు లక్ష యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఆయన వివరించారు, అలాగే గ్రామంలో పశువులకు నీటి వెలువ కోసం మూడు కుండీలు మంజూరయ్యాయని వాటికి సైతం 1,50,000 మంజూరు కావడం జరిగిందన్నారు, అలాగే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శుక్రవారం గ్రామ పాలకవర్గ సమక్షంలో ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ రఘు తెలిపారు, పనుల నాణ్యతలో ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఇందల్వాయి ఎంపీడీవో అనంతరావు సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ్ గౌడ్, ఏపీఓ పోశెట్టి, వార్డు సభ్యులు కిష్టయ్య, బాలయ్య, తిరుపతి, లక్ష్మి, జయ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అరుణ, శ్రీనివాస్ రెడ్డి, రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



ఏర్గట్ల,బతుకమ్మ: తడపాకల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో "బాల్ వివాహ ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ గంగ హంస (వర్ల్డ్-ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్) నిజామాబాద్ సంస్థ కమ్యూనిటీ కౌఆర్డినేటర్ సౌమ్య పాల్గొని బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు,బాలికల ఆరోగ్యం,విద్య, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు.ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను తెలియజేస్తూ.బాల్య వివాహాలకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు లేదా సమాచారం తెలిసినప్పుడు చైల్డ్ హెల్ప్లైన్ 1098కు ఫోన్ చేసి సహాయం పొందాలని విద్యార్థులకు సూచించారు.ఇట్టి కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జావిద్ ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ లో పాల్గొని ముఖ్య సూచనలు చేయడం జరిగింది.

మద్నూర్‌లో కార్తీక భక్తి వైభవం





. . . ఆధ్యాత్మిక శోభతో మారుమోగుతున్న వీధులు

. . . వీధివీధినా భజనల సందడి .. పూలవర్షం మంగళహారతులతో భక్తులకు ఘన స్వాగతం

మద్నూర్, బతుకమ్మ :కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కార్తీక ప్రభాత్ ఫేరి?గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ప్రతిరోజూ బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రలేస్తున్న భక్తులు భజనలు, కీర్తనలతో వీధివీధినా పర్యటిస్తూ ఆలయాలను దర్శించుకుంటున్నారు. తెల్లవారుజామున గ్రామ వీధులన్నీ భక్తి పాటలతో మారుమోగు తుండగా,మద్నూర్ మొత్తం భక్తిమయంగా మారింది.

పూలవర్షం,మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం:

ప్రభాత్ ఫేరి భక్తులు తమ ఇంటి ముందుకు చేరుకోగానే గ్రామస్థులు చూపిస్తున్న ఆదరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. భక్తులపై పూలవర్షం కురిపిస్తూ మంగళహారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. కొన్నిచోట్ల భక్తులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జంగం మహేశ్వరులు సంగయప్ప,శంకరప్ప ముందుండి భజనలను నడిపిస్తుండగా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు,మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి రావడం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

ప్రత్యేక ఆకర్షణగా శునకం,ఇస్కాన్ ప్రతినిధుల భాగస్వామ్యం:

ఈ ప్రభాత్ ఫేరిలో ప్రతిరోజూ భక్తుల వెంట ఒక శునకం నడుస్తుండటం గ్రామంలో ప్రత్యేక చర్చనీయాంశమైంది. అలాగే ఒక రోజు గోమాత కూడా ప్రభాత్ ఫేరిలో పాల్గొనడం భక్తులకు ఆనందాన్ని కలిగించింది. మద్నూర్‌లో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం గురించి తెలుసుకున్న ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు సైతం ఒక రోజు పాల్గొని భజనల్లో భాగస్వాములయ్యారు.

సమాజ్ పెద్దల ప్రోత్సాహం:

రాజస్థాన్ మహేశ్వర్ సమాజ్ పెద్దలు ఈ కార్యక్రమానికి తమ పూర్తి సహకారం అందిస్తూ ముందుండి ప్రోత్సహిస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది భక్తులు స్వచ్ఛందంగా పాల్గొంటూ భజనలు,నామస్మరణతో గ్రామంలోని ఆలయాల సందర్శన కొనసాగిస్తున్నారు. కార్తీక మాస సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తున్న ఈ ప్రభాత్ ఫేరి మద్నూర్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది.

విద్యార్థులు చదువులో రాణించాలి

-ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను టార్గెట్ చేసుకొని,ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో చదువులో రాణించాలని సూచించారు. బాల్య వివాహ రహిత భారత్ 100 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమం--2026--27, అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం (ఐవిఎడబ్ల్యూ --2026) లను పురస్కరించుకొని శుక్రవారం భీమ్‌గల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సఖి వన్ స్టాప్ సెంటర్, నిజామాబాద్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్, పాఠశాల అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తుకు బలమైన పునాది



వేసుకోవాలన్నారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ విద్యార్థులకు బాల్య వివాహ నిషేధ చట్టం--2006, పోక్సో చట్టం--2012, మహిళలు, బాలికలపై హింస నివారణ, సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిలింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల దుష్పరిణామాలు, బాలల హక్కులు, బాలికల విద్య ప్రాముఖ్యత, మహిళలు బాలికల భద్రత, సైబర్ వేధింపులపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను విద్యార్థులకు ప్రదర్శింపజేసి తద్వారా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో బాల్య వివాహాల నిర్మూలన, మహిళలు, బాలికల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయరాణి, శారద , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

భాధిత కుటుంబానికి ఐటీఏ ఆర్థిక సహాయం

ఆర్మూర్, బతుకమ్మ :మండలంలోని పత్తేపూర్ గ్రామానికి చెందిన గడ్డం మృత్యం రెడ్డి కుటుంబ సభ్యులకు ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జీవనోపాధి కోసం ఇజ్రాయేల్ దేశానికి వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం అనారోగ్యంతో మృత్యంరెడ్డి మృతి చెందిన నేపథ్యంలో ఇజ్రాయేల్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు పత్తేపూర్‌లోని మృత్యం స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల నుంచి విరాళాల రూపంలో సేకరించిన రూ.9,27,400 (తొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మృత్యం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నీరడి ప్రకాష్, ఉపాధ్యక్షులు కరన్ గౌడ్ ,శివగౌడ్ -- ప్రధాన కార్యదర్శి,సందీప్ - కోశాధికారులు ఫోన్ లొ మాట్లాడుతూ, మృత్యం కుటుంబానికి ఇజ్రాయేల్ తెలంగాణ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఇంత పెద్ద మొత్తాన్ని త్వరితగతిన డబ్బులని కలెక్ట్ చేసిన ఇత్తెడి సాగర్ , నిర్మల్ సాగర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మృత్యం రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చి, మానవతా దృక్పథంతో అండగా నిలిచిన ప్రతి దాతకు, అసోసియేషన్ సభ్యులకు భాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో కోనపర్తి నరేందర్ వ్యవస్థాపకులు,పస్క సుధాకర్ మాజీ చైర్మన్, కట్కం రాకేష్ -- బోర్డు సభ్యులు, మాజీ ఉపాధ్యక్షులు చాప మనోహర్, లక్ష్మారెడ్డి వన్నెల్,లు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవానికి జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కు ఆహ్వానం..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ను ఆహ్వానించేందుకు హైదరాబాద్ లో మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ను శుక్రవారం రోజున పెద్దమ్మ తల్లి ఆలయం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ కలిసిన వారిలో దార్ఫీ సాయిలు, మొద్దుల నర్సయ్య, ఏముల గజేందర్, బైండ్ల అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఇందూరు చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.



ప్రాక్టికల్ ట్రైనింగ్‌తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

-ఒకేషనల్ కోర్సుల ద్వారా అకౌంటింగ్,

ఆడిటింగ్‌పై నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.

బి ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి,



భీమ్ గల్, బతుకమ్మ :విద్యార్థులు తమ కోర్సుల్లో ప్రాక్టికల్, ట్రైనింగ్ చేసి ఉపాధి అవకాశాలను సులువుగా పొందవచ్చునని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులో భాగంగా అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విద్యను అభ్యసిస్తున్న మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజెట్) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకౌంటింగ్ లెక్కలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు, ఖాతాల నమోదు, ఆడిటింగ్ ప్రక్రియలను ఎలా చేపడుతున్నారనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఒకేషనల్ కోర్సులు విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానమే కాకుండా, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ వంటి కోర్సుల్లో ప్రాక్టికల్ శిక్షణ ద్వారా లెక్కల నిర్వహణ, ఆడిటింగ్, పన్నుల విధానాలపై అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు.ఈ శిక్షణ భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థులు శ్రద్ధతో శిక్షణ పొందుతూ వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ క్రాంతి కృష్ణ, ఐటీసీ ఏజెన్సీ, వృషభ ఏజెన్సీలకు చెందిన రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోజూ ఈ కూరగాయలను తింటే అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.. వైద్యుల సూచన..



వెబ్ డెస్క్, బతుకమ్మ:కూరగాయలు మన శరీరానికి పీచు పదార్థాలు, విటమిన్లు, ప్రత్యేకమైన వృక్ష రసాయనాలను అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడంలో సహాయపడతాయి. సమతుల్యమైన, మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్ల ద్వారా మొత్తం క్యాన్సర్లలో 30 నుంచి 40 శాతం వరకు నివారించవచ్చని ఒక అధ్యయనం వెల్లడించింది. అయితే ఒక్క ఆహార పదార్థం క్యాన్సర్‌ను పూర్తిగా నివారించలేదని, నయం చేయలేదని గుర్తుంచుకోవాలి. క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడే ఎనిమిది కూరగాయలను నిపుణులు సూచించారు. వాటి గురించి వారు వివరించారు.

వెల్లుల్లి, పచ్చి ఉల్లిపాయ, టమాటా..

వెల్లుల్లి జీర్ణాశయ క్యాన్సర్ ముప్పు తగ్గడంతో సంబంధం కలిగి ఉంటుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీని ప్రయోజనాలు పొందాలంటే వెల్లుల్లిని దంచిన లేదా తరిగిన తర్వాత సుమారు పది నిమిషాలు పక్కన ఉంచి, వంట చివర్లో కలపాలి. ఉల్లిపాయలో ముఖ్యంగా పైపొరల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీలైనంతవరకు పచ్చి ఉల్లిపాయను సలాడ్ లేదా రైతాలో తీసుకోవాలి. టమాటాలను ఉడికించడం వల్ల వాటిలోని లైకోపీన్ శరీరానికి అందుబాటులోకి వచ్చే పరిమాణం పెరుగుతుంది. కొద్దిగా నూనెతో వండితే లైకోపీన్ శోషణకు సహాయపడుతుంది. అయితే చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ప్యాకెట్ కెచప్‌కు దూరంగా ఉండాలి.

క్యారెట్లు, బ్రోకలీ, పుట్టగొడుగులు..

క్యారెట్లను కొద్దిగా నూనెతో తేలికగా ఉడికించి తినడం వల్ల వాటిలోని విటమిన్ ఎ శరీరానికి బాగా అందుతుంది. కాలీఫ్లవర్‌ను ఆవిరిపై ఉడికించడం లేదా కొద్దిసేపు వేయించడం మంచిది. ఎక్కువసేపు నీటిలో ఉడికిస్తే పోషకాలు నీటిలో కలిసిపోయే అవకాశం ఉంటుంది. క్యాబేజీని కూడా బాగా కడిగి, తక్కువ సమయం వేయించి లేదా ఆవిరిపై ఉడికించి తీసుకోవాలి. బ్రోకలీని మూడు నుంచి నాలుగు నిమిషాలు మాత్రమే ఆవిరిపై ఉడికించి, పైన కొద్దిగా పచ్చి ఆవాల పొడి చల్లుకుని తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల క్యాన్సర్ రక్షణతో సంబంధం ఉన్న సల్ఫోరాఫేన్ అనే పదార్థం ఏర్పడడానికి సహాయపడుతుంది. పుట్టగొడుగులను మాత్రం పచ్చిగా కాకుండా ఐదు నుంచి ఏడు నిమిషాలు వేయించి లేదా గ్రిల్ చేసి తినాలి. అడవుల్లో సహజంగా పెరిగే పుట్టగొడుగులను గుర్తుతెలియకుండా తినకూడదు. వాటిలో కొన్ని విషపూరితమైనవి ఉంటాయి.

400 గ్రాములు తినాలి..

ఈ ఎనిమిది కూరగాయలను ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన అవసరం లేదు. రోజుకు సుమారు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అంటే దాదాపు ఐదు గుప్పిళ్లకు సమానమైన పరిమాణం. వివిధ రకాల కూరగాయలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా వాటిలోని భిన్నమైన పోషక ప్రయోజనాలను పొందవచ్చు. ఒక్క కూరగాయ క్యాన్సర్‌ను నయం చేయదు. మనం తీసుకునే మొత్తం ఆహారం, జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

పురుషులు చక్కని శరీరాకృతి కావాలంటే ఈ సూచనలు పాటించాలి.. ఇవన్నీ కీలకమే..



వెబ్ డెస్క్, బతుకమ్మ:భారతీయ పురుషుల్లో వ్యాయామంపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. జిమ్‌లకు వెళ్లడం, కండరాలను పెంచుకోవడం, ప్రోటీన్ సప్లిమెంట్లు తీసుకోవడం, రోజువారీ అడుగులను లెక్కించడం, ఫిట్‌నెస్ ట్రాకర్లను ఉపయోగించడం వంటివి సాధారణమయ్యాయి. అయితే శరీరం దృఢంగా కనిపించడం మాత్రమే ఆరోగ్యానికి సూచిక కాదని వైద్యులు చెబుతున్నారు. కండరాలు బాగా కనిపిస్తున్నప్పటికీ అధిక రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిల పెరుగుదల, కొలెస్ట్రాల్ సమస్యలు, ఫ్యాటీ లివర్ వ్యాధి వంటి సమస్యలు ఉంటాయి. వీటిలో చాలా వరకు ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలనూ చూపించవు.

సప్లిమెంట్లతో ఉపయోగం ఉంటుందా..?

ప్రోటీన్ పొడులు, కండరాల పెరుగుదలకు ఉపయోగించే సప్లిమెంట్ల వినియోగం పెరుగుతున్నప్పటికీ, అవసరానికి మించి ప్రోటీన్ తీసుకోవడం మంచిది కాదు. శరీర బరువు, వయసు, శారీరక శ్రమ, వ్యాయామ తీవ్రత, ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రోటీన్ అవసరం మారుతుంది. సాధారణంగా ప్రతి కిలో శరీర బరువుకు ఒక గ్రాము ప్రోటీన్ అవసరమవుతుందని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ కండరాలను పెంచుకోవాలనుకునేవారికి రోజుకు 1.5 నుంచి 2 గ్రాముల వరకు అవసరం అవుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. అయితే అందరికీ ఇదే మోతాదు వర్తించదు. వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా లేకుండా సప్లిమెంట్లు, టెస్టోస్టెరాన్ పెంచే ఉత్పత్తులు, ఇతర హార్మోన్ సంబంధిత పదార్థాలు వాడడం ఆరోగ్యానికి హానికరం అయ్యే అవకాశం ఉంటుంది.

ఆరోగ్య సమస్యలు ఉన్నాయా..?

పురుషులు శరీర ఆకృతిపైనే కాకుండా రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలు, కాలేయ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలి. ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. వయసు, కుటుంబంలో ఉన్న వ్యాధుల చరిత్ర, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి వైద్యుల సలహాతో అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, క్రమరహిత ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి.

ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..

వ్యాయామంతోపాటు తగినంత నిద్ర, విశ్రాంతి, సమతుల్య ఆహారం, ఒత్తిడి నియంత్రణ కూడా ఎంతో ముఖ్యం. నిద్రలేమి, దీర్ఘకాలిక ఒత్తిడి, అధిక మద్యపానం జీవక్రియలపై, హార్మోన్ల సమతుల్యతపై, గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. కండరాలు, సిక్స్‌ప్యాక్, శరీరాకృతి ఆధారంగా ఆరోగ్యాన్ని అంచనా వేయలేమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. నిజమైన ఆరోగ్యం అంటే శరీరంలోని అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం, మానసికంగా ప్రశాంతంగా ఉండడం. కాబట్టి పురుషులు కేవలం ఆరోగ్యంగా కనిపించడమే కాకుండా నిజంగా ఆరోగ్యంగా ఉండడానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

పశు గ్రామానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు ..

బికాదు బూడిదైపోయినా పశుగ్రాసం



ఇందల్వాయి , బతుకమ్మ ఇందల్వాయి గ్రామంలోని పస్టగా వైపు ఇటీవల వరి పంటను రైతులు కోసుకొని పశువుల కోసం వరి గడ్డిని వదిలి వేయగా శుక్రవారం ఉదయం ఎవరో గుర్తుని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పశు గ్రాసంతో పాటు అటువైపు బోర్లు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు, దీంతో గ్రామంలో తీవ్ర స్థాయిలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎవరో గుర్తుతెలియ వ్యక్తులు పశువులు మేసే మేతకు నిప్పు పెట్టి తాత్కాలిక ఆనందం పొందుతున్నారని ఇది పద్ధతి కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్రమాదంలో బోర్ల వద్ద ఉన్నటువంటి కేబుల్ వైర్లు, పైపులైన్లు, కేసింగులు ప్రమాదంలో కాలిపోయాయని కొందరు రైతులు ఆరోపించారు, పోలీసులు నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

మాన్యాపూర్‌లో "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" నమోదు ప్రారంభం



బిచ్కుంద.,బతుకమ్మ: బిచ్కుంద మండలం మాన్యాపూర్ గ్రామంలో "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" నమోదు ప్రక్రియను సర్పంచ్ కుశంగి బలరాం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పందిరి గంగబోయి, పంచాయతీ కార్యదర్శి జి. అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ జెండా ఆవిష్కరణ



నందిపేట్ బతుకమ్మ.తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డిపో సెక్రెటరీ సురేందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తూ డిపో అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క డ్రైవర్లు కండక్టర్ లు కృషి చేస్తూ డిపో ను లాభాల దిశగా ముందుకు సాగాలి అని సూచించారు ఈ కార్యక్రమం లొ రాష్ట్ర నాయకులు మురళి, వందేమాతరం శ్రీనివాస్, జిల్లాప్రసిడెంట్ సర్వయ్య,సెక్రటరీ మాక్లూర్ శేఖర్,రవీందర్, మధు, జిజి రామ్, రామడుగు రాజేశ్వర్, గంగాధర్, సత్తర్, హైమద్, మరియు డిపో సిబ్బంది యూనియన్ నాయకులు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

తిరుపరంకుండ్రంలో రేపు దీపం వెలిగించాల్సిందే

తమిళనాడు సర్కార్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతర్ పై ధిక్కర పిటిషన్

వెబ్ డెస్క్, బతుకమ్మ : తిరుపరంకుండ్రం దీపం వివాదంపై సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ 24న దీపథూన్ వద్ద దీపం వెలిగించకపోవడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొండపై ఉన్న రాతిస్తంబంపై దీపం వెలిగించాలని సుప్రీంకోర్టు గతంలో చెప్పినప్పటికీ ఉచ్చిపిళ్లైయార్ ఆలయ దీపం మండంపైనే మహాదీపం వెలిగించారు. దానితో సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ధిక్కరణ పిటిషన్ నమోదైంది. దానిపై శుక్రవారం సుప్రీంకోర్టు తన తీర్పులో నవంబర్ 28న దీపం వెలిగించేలా తాజా ఆదేశాలు ఇచ్చింది. దర్గా నుంచి కనీసం 50 మీటర్ల దూరంలో దీపం వెలిగించేందుకు అనుమతిస్తూ, ఆలయం, దర్గాకు సీఆర్ పీఎఫ్ భద్రత కల్పించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఎవరూ తమ ఇష్టానుసారం మార్చలేరని జస్టిస్ అరవింద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు హెచ్చరికలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి!.